


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

06 ఆదివారం సెప్టెంబర్ 2026 — పేజీలు: 3


## చంద్రకాంత్‌కు ఉత్తమ ఫిజికల్ డైరెక్టర్ పురస్కారం



**సికింద్రాబాద్-సెప్టెంబర్5 (సత్య నిష్ఠ)**

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా, శనివారం రోజు అబిడ్స్ లోని స్టాన్లీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సభలో, బన్సీలాల్ పేట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న యం.చంద్రకాంత్, ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడి పురస్కారాన్ని, హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య చేతుల మీదుగా అందుకున్నారు.

# ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తుంది

- **రైతు సంక్షేమం కోసం లక్ష 70 వేల కోట్లు ఖర్చు చేశాము**
- **మహిళలు ఆర్థికంగా ఎదగడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుంది**
- **అన్ని వర్గాల వారికి తమ ప్రభుత్వంలో పదవులు ఇచ్చాము**
- **పదిహేను వేల కోట్లు ఉచిత విద్యుత్ కోసం ఖర్చు చేశాము**
- **ఒక కోటి 60 లక్షల మందికి రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇచ్చాము**
- **ఈ నెలాఖరులో సిరిసిల్లలో బహిరంగ సభ**
- **రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి**

**నల్లగొండ- సెప్టెంబర్ 5 (సత్య నిష్ఠ)**

ప్రజా పాలన పేదలు, సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు.శనివారం అయన నల్గొండ జిల్లా, నకిరేకల్ మున్సిపాలిటీలో 344.92 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాప నలు, ప్రారంభోత్సవాలు చేశారు. హెలికాప్టర్ ద్వారా నకిరేకల్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి వివిఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం 32 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 100 పడకల ప్రాంతీయ వైద్యశాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. కాన్వాయ్ ద్వారా ప్రజలకు అభివాదం చేస్తూ ముఖ్యమంత్రి రాజీవ్ గాంధీ మినీ స్టేడియం చేరుకున్నారు. అక్కడ 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి, 45.6 కోట్ల రూపాయల వ్యయంతో నకిరేకల్ – గురజాల రోడ్డు నుండి భైరవుని బండ వరకు, భైరవుని బండ నుండి అమ్మనబోలు రోడ్డు, మరియు అమ్మనబోలు నుండి రామంజపురం రోడ్డు నిర్మాణాలకు 20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయాల సముదాయానికి, 9.85 కోట్ల రూపాయల వ్యయంతో నకిరేకల్ మున్సిపాలిటీలో నిర్మించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు , కోటి 10 లక్షల రూపాయల వ్యయంతో నకిరేకల్ మున్సిపాలిటీలో నిర్మించనున్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. 2.74 కోట్ల రూపాయల వ్యయంతో కేతేపల్లి మండలం, గుడిపల్లి లో నిర్మించిన 33/11 కెవి సబ్‌స్టేషన్ ను ప్రారంభించారు. అంతేకాక 3.63 కోట్ల రూపాయల వ్యయంతో యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, మునిపాములలో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయగా, 17.5 కోట్ల రూపాయల వ్యయంతో నకిరేకల్ మున్సిపాలిటీలో పాత ఎన్ హెచ్ –9 రహదారి విస్తరణ, పటిష్టపరిచే పనులు ప్రారంభించారు. 6.25 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నకిరేకల్ మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి అలాగే 6.25 కోట్ల రూపాయల వ్యయంతో చిట్యాల లో నిర్మించనున్న చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ 30 నెలల ప్రజా పాలన కాలంలో రైతుల సంక్షేమం కోసం లక్ష 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని చేయలేదని, చివరి విడత రైతు భరోసా కూడా ఇవ్వలేదని ,తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 25 లక్షల 30 వేల మంది రైతులకు 20,617 కోట్ల రూపాయలు రెండు లక్షల చొప్పున రుణమాఫీ చేశామన్నారు. రైతు భరోసా కింద గడచిన 32 నెలల కాలంలో 36 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేశామని తెలిపారు. రైతులకు 15 వేల కోట్లు ఉచిత విద్యుత్ పై ఖర్చు చేశామని చెప్పారు. ఆడబిడ్డలను ఆర్థికంగా వారి కాళ్లపై వారిని నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యాన్ని కలగజేసి 11 వేల కోట్ల రూపాయలు ఆర్టీసీకి చెల్లించినట్లు తెలిపారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్తు ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేశామని, హైదరాబాద్లో హైటెక్ సిటీ, శిల్పారామం వద్ద 1000 కోట్ల రూపాయల విలువచేసే మూడున్నర ఎకరాల స్థలంలో ఇందిరా మహిళా శక్తి ఉత్పత్తులు అమ్ముకునే అవకాశం కల్పించామన్నారు. 30 నెలల్లో 60 వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను మహిళలకు ఇచ్చామని, మహిళలకు క్యాంటీన్ల నిర్వహణ,



పెట్రోల్ బంకులు, విద్యార్థుల యూనిఫార్మ్ కుట్టడం, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, పాఠశాలలో వంట వండే పనిని ఇప్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 67 లక్షల స్వయం సహాయక మహిళా సంఘాలకు ఆర్థికంగా అండగా నిలబడినట్లు వెల్లడించారు. యువత సంక్షేమంలో భాగంగా అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే 72,000 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రాణాలు కోల్పోయిన శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ కు మహిళా కమిషన్ సభ్యురాలుగా పదవి ఇచ్చామని, అలాగే అన్ని వర్గాల ప్రతినిధులకు ఎమ్మెల్సీ పదవులు ఇచ్చామని, ప్రజా పాలన పేదలు, ఆడబిడ్డలు, తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థులు, యువత, సమాజంలో అన్ని వర్గాల కోసం అని చెప్పారు. మూడు కోట్ల 40 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని, కోటి 60 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. ఈనెలాఖరులో సిరిసిల్లలో బహిరంగ సభ నిర్వహిస్తామని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి డిఆర్డిఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు స్త్రీ నిధి కింద 108 కోట్ల,36 లక్షల 27 వేల రూపాయల చెక్కును అందజేశారు. అంతేకాక మెప్మా మహిళలకు 43 కోట్ల 49 లక్షలు రూపాయల రుణాల చెక్కును అందించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన బ్రాహ్మణ వెల్లెములను పూర్తి చేశామని, ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ వేగవంతం చేసి పూర్తి చేస్తామని, ఎంఆర్పి ఎస్ఎల్బీసీ హైలెవెల్ కెనాల్ పనులను సంవత్సరంలోపు పూర్తి చేస్తామని, ధర్మారెడ్డి కాలువ, పిల్లాయిపల్లి కాలువ,బునియదిగాని కాలువ లు పూర్తి చేస్తామని, మూసి ఆయకట్టుకు సంపూర్ణంగా నీళ్లు వచ్చేలా చేస్తామని ,ఎస్ఎల్బీ సి టన్నెల్ పనులను 2028 లోపు పూర్తి చేస్తామని, అలాగే డిండి ప్రాజెక్టు పూర్తి చేస్తేమని, అడిగిన వారందరి రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా 6 కేజీల సన్నబియ్యమిస్తున్నమని తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీ ,బీసీ విద్యార్థులు ఉన్నత స్థాయిలో చదువుకోవాలనే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్లు, పాఠశాలల్లో మెరుగైన వసతులను కల్పిస్తున్నదని తెలిపారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తమది పేదల ప్రభుత్వమని, సర్వాయి పాపన్న విగ్రహాన్ని పెట్టించామని, గద్దర్ అవార్డులు ప్రకటించామని, అందెశ్రీ రచించిన పాటకు గౌరవం కల్పించామని, తమ ప్రభుత్వం విద్య, వైద్యం పట్ల చూపిస్తున్న చొరవ చిన్నది కాదని అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్ ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రజా పాలన లో విద్య, వైద్యం, సాగునీటి ప్రాజెక్టులను కొనసాగిస్తున్నా మని, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు తెలిపారు. “ వెయ్యి రోజుల ప్రజా పాలన ప్రగతి సభ “పేరుతో నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ,ఎం ఎల్ ఏ బీర్ల ఐలయ్య,ఎం ఎల్ సి లు నెల్లికంటి సత్యం,శంకర్ నాయక్, మునుగోడుఎం ఎల్ ఏ కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి,తుంగతుర్తి ఎం ఎల్ ఏ మందుల సామేలు,భువనగిరి ఎం ఎల్ ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,నాగార్జున సాగర్ ఎం ఎల్ ఏ కుందూరు జయవీర్ రెడ్డి,మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి,దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్, జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్,ఎస్ పి శరత్ చంద్ర పవర్, ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్



**నల్లగొండ-సెప్టెంబర్ 5( సత్యనిష్ఠ)**
1000 రోజుల ప్రజా పాలన ప్రగతి సభకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికిన నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత.

## నడిగూడెంలో సిసి రోడ్డు శంకుస్థాపన

- చైర్ పర్సన్ తిరుపతమ్మ సుదీర్.



**కోదాడ - సెప్టెంబర్ 5 (సత్యనిష్ఠ)** నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలకు వెళ్ళు రహదారిలో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, స్థానిక సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల సహకారంతో గ్రామా సమగ్రాభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు వార్డు సభ్యులు దున్నా లింగయ్య, నాగారపు సరస్వతి రాము, బాణాల సతీష్ కుమార్, కాసాని మాధవి గోపీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, చిల్లంచర్ల సత్య నారాయణ, బోళ్ల నర్సిరెడ్డి, కాసాని శివలింగం, శ్రీరాముల శ్రీనివాస్, గుండు విజయ రామారావు, కాసాని శివకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు షేక్ జలీల్, టిడిపి నాయకులు బూరుగడ్డ తామస్, గ్రామస్తులు కొండా వెంకన్న, వందనపు సూరిబాబు, గంటేపంగు బుచ్చయ్య, కొత్తూరు శ్రీనివాస్, గంటేపంగు సురేషు, గంటేపంగు నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం డిసెంబర్ 1,2,3న చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయండి

- **సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**




**భువనగిరి-సెప్టెంబర్ 5 (సత్య నిష్ఠ)**
దేశంలో కార్మికవర్గం సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి, ప్రజా ప్రయోజనాలను పరిరక్షించడానికి డిసెంబర్ 01,2,3న చలో పార్లమెంట్‌కి లక్షలాదిగా తరలిరావాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. శనివారం రోజున యాదగిరిగుట్ట పట్టణంలో సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటి సమావేశాలు ప్రారంభమయ్యాయి. సమావే శాలకు ముందు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం జరిగిన సభలో ప్రారంభ ఉపన్యాసం చేశారు. అమరవీరులకు సమావేశం ఘనంగా నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ దేశంలోని కార్మికులు ఎన్నో దశాబ్దాల పాటు సాగించిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులు, సంక్షేమ పథకాలను బలహీనపరి చే విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తో oదనీ ,కార్మికుల హక్కుల పరిరక్షణ కంటే కార్పొరేట్ సంస్థలకు మరింత స్వేచ్ఛ కల్పించడమే ప్రభుత్వ విధానాల ప్రధాన లక్ష్యంగా మారిందనీ విమర్శించారు. ఈ పరిస్థితుల్లో కార్మికవర్గం మౌనంగాఉంటే గతంలో సాధించుకున్న హక్కులు ఒక్కొక్కటి గా కోల్పోయే ప్రమాదం ఉన్నదని,ఐక్య పోరాటమే కార్మికవర్గానికి ఏకైక మార్గమని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్ లు దేశంలోని కోట్లాది మంది కార్మికులపై తీవ్ర ప్రభావం చూపనున్నా యన్నారు. వేతనాలు, పారిశ్రామిక సంబంధాలు, సామాజిక భద్రత, వృత్తి భద్రత--ఆరోగ్య పరిస్థితులకు సంబంధిం చిన అనేక చట్టాలను ఒకే కోడ్‌లలోకి తీసుకువచ్చి కార్మికులకు ఉన్న రక్షణలను బలహీనపరిచే విధంగా మార్పులు చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనం, సామాజిక భద్రత, సంఘటి తమయ్యే హక్కు, సమ్మె హక్కు వంటి అంశాలపై కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించా యి. బ్యాంకులు, బీమా, రవాణా, విద్యుత్, రైల్వేలు, రక్షణ, ఉక్కు, బొగ్గు, చమురు తదితర రంగాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు కోట్లాది ప్రజలకు సేవలందిస్తున్నాయి. అయితే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం, కాంట్రాక్టీకరణ మరియు ఔట్‌సోర్సింగ్‌ను పెంచడం వల్ల శాశ్వత ఉద్యోగాలు తగ్గుతున్నాయి. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం అంటే కార్మికుల ఉద్యోగాలను మాత్రమే కాదు---దేశ ప్రజల ఆస్తులను కాపాడుకోవడం. అందువల్ల ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేసి, వాటిని మరింత బలోపేతం చేయాలని కార్మికవర్గం డిమాండ్ చేస్తోంది. దేశంలోని అనేక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు పెరుగుతున్నాయి.ఒకే పని చేస్తున్నప్పటికీ శాశ్వత ఉద్యోగులతో పోలిస్తే కాంట్రాక్టు కార్మికులకు తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, సామాజిక భద్రతలో లోపాలు వంటి సమస్యలు ఉన్నాయి. సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత, చట్టబద్ధమైన హక్కులు, సామాజిక భద్రత కల్పించాలి. అసంఘటిత, గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి.దేశ ఆర్థిక వ్యవస్థలో అసంఘటిత రంగ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారు. నిర్మాణ కార్మికులు, రవాణా కార్మికులు, వీధి వ్యాపారులు, గృహ కార్మికులు, ఆటో--టాక్సీ డ్రైవర్లు, డెలివరీ కార్మికులు తదితరులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. స్విగ్గయ్ , జొమాటో , , ఉబెర్ , రాపిడో , అమెజాన్ , పోర్టర్ తదితర ప్లాట్‌ఫామ్‌లపై పనిచేసే కార్మికులకు స్థిరమైన వేతనం, ఉద్యోగ భద్రత, పెన్షన్, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా వంటి సామాజిక భద్రతలు తగిన స్థాయిలో లేవు.గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులను కార్మికులుగా గుర్తించి, వారికి చట్టబద్ధమైన హక్కులు మరియు సమగ్ర సామాజిక భద్రత కల్పించాలి.ధరల పెరుగుదల-కార్మిక కుటుంబాలపై పెరుగుతున్న భారం నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న ప్పటికీ కార్మికుల ఆదాయాలు అదే స్థాయిలో పెరగడం లేదు. ఇంటి అద్దెలు, విద్య, వైద్యం, రవాణా, విద్యుత్, వంట గ్యాస్, ఆహార పదార్థాల ధరలు పెరగడంతో కార్మిక కుటుంబాల జీవన పరిస్థితులు మరింత భారంగా మారుతున్నాయి. ధరల పెరుగుదలను అరికట్టి, కార్మికులకు జీవించ డానికి సరిపడే వేతనాలు కల్పించాలి.కనీస వేతనం కేవలం చట్టపరమైన సంఖ్యగా కాకుండా కార్మిక కుటుంబం గౌరవంగా జీవించగలిగే జీవన వేతనంగా ఉండాలి. దేశంలో యువతకు స్థిరమైన ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. శాశ్వత ఉద్యోగాల స్థానంలో తాత్కాలిక, కాంట్రాక్టు, గిగ్ ఉద్యోగాలు పెరుగుతున్నాయి.ఉద్యోగం కోసం చదువుకున్న యువత సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.యువతకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. ప్రైవేటు రంగంలో ఉద్యోగ భద్రతను కల్పించాలి. యువతను అసంఘటిత, అనిశ్చిత ఉపాధి వైపు నెట్టే విధానాలను మార్చాలి. ఈ నేపథ్యంలో కార్మికవర్గం తన అసంతృప్తిని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా దేశ రాజధాని ఢిల్లీలో తన ఐక్యతను, పోరాట శక్తిని ప్రత్యక్షంగా ప్రదర్శించాల్సిన సమయం వచ్చింది.డిసెంబర్ 1న ఢిల్లీ మార్చ్ ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది కార్మికులు ఢిల్లీకి తరలిరావాలి.48 గంటల పాటు ఢిల్లీలో కార్మికుల మహాసమీకరణను నిర్వహించి, కేంద్ర ప్రభుత్వానికి కార్మికవర్గం ఐక్యతను, బలాన్ని చాటాలి.ఇది కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్త పోరాటాన్ని మరింత ఉధృతం చేసే కీలక కార్యక్రమం.తెలంగాణ రాష్ట్రంలోని సీఐటీయూ అనుబంధ యూనియన్లు, జిల్లా కమిటీలు, పారిశ్రామిక ప్రాంతాలు, రవాణా రంగం, ప్రభుత్వ--ప్రైవేటు రంగాలు, అసంఘటిత రంగాలు, గిగ్--ప్లాట్‌ఫామ్ కార్మికులను విస్తృతంగా సమీకరించాలి. ప్రతి యూనియన్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. ప్రతి జిల్లాలో సన్నాహక సమావేశాలు నిర్వహించాలి. కార్మికులకు ఢిల్లీ మార్చ్ ఉద్దేశాలను వివరించాలి.విస్తృత ప్రచారం నిర్వహించాలి. కార్మిక కుటుంబాలను కూడా కార్యక్రమానికి అనుసంధానం చేయాలి. దేశాన్ని నిర్మించేది కార్మికవర్గమే. పరిశ్రమలను నడిపేది కార్మికులే. రవాణాను కొనసాగించేది కార్మికులే. ప్రజలకు సేవలందించేది కార్మికులే. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచేది కార్మికవర్గమే. అటువంటి కార్మిక వర్గం హక్కులపై దాడి జరుగుతున్నప్పుడు మౌనంగా ఉండటం సాధ్యం కాదనీ అందుకే డిసెంబర్ 01, 2, 3 తేదీలలో జరిగే చలో పార్లమెంట్ లో లక్షలాదిగా కార్మికులు పాల్గొనీ కార్మిక శక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ వీరయ్య, జె మల్లికార్జున్, భూపాల్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ వీరారెడ్డి, రమ, శ్రీకాంత్, జె వెంకటేష్, వి ఎస్ రావు, వంగూరి రాములు, ఈశ్వర్ రావు, కూరపాటి రమేష్,కళ్యాణం వెంకటేశ్వర్లు , రాష్ట్ర నాయకులు , యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం,నాయకులు దాసరి పాండు, ఎండి పాషా, గొరిగే సోములు,సుబ్బారు సత్యనారాయణ, యస్ కె షరీఫ్, సి హెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల పాలనా విఫలం అయ్యింది

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి**

**సత్య నిష్ఠం ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి**

అబద్దాలతోహామీలతో ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన వెయ్యి రోజుల పాలన విఫలమైందని హుజుర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంక రెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి బాకీ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో అమలు కాని హామీలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అయితే వెయ్యి రోజులు గడుస్తున్నా అనేక హామీలు అమలుకు నోచుకోలేదని ఆరోపించారు .ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, అమలు కాని హామీలను గుర్తు చేస్తూ గ్రామగ్రామాన బాకీ కార్డులను పంపిణీ చేసి కాంగ్రెస్



ప్రభుత్వాన్ని నిలదీయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఆరు గ్యారంటీల అమలు పరిస్థితిపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన కోరారు. నేటి నుంచి గ్రామగ్రామాన బాకీ కార్డుల పంపిణీతో పాటు ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రైతుల సమస్యలు, వ్యవసాయానికి సాగునీరు, సంక్షేమ పథకాల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. సాగర్ ఆయకట్టుకు సాగునీరును యధావిధిగా కొనసాగించాలని లేనిపక్షంలో రైతుల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, పెండెం వీరయ్య గౌడ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, పెండెం ధనయ్య గౌడ్, రాజమల్లు, నగేష్, వేణు, వెంకటేష్, లింగయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక ఉద్యమానికి నరసయ్య మృతి తీరని లోటు

**అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ సంతాపం**

**సత్యనిష్ఠ ఆర్సి హుజుర్నగర్ గరిడేపల్లి**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు, సీనియర్ ఉద్యమ నాయకులు చిన్నపంగ నరసయ్య గుండెపోటుతో శనివారం తెల్లవారుజామున 3 గంటలకు సూర్యాపేటలోని తన స్వగృహంలో మృతి చెందారు. ఆయన మృతి పట్ల అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. "చిన్నపంగ నరసయ్య మరణంతో మంచి మిత్రుడి ని, నిబద్ధత కలిగిన ఉద్యమ నాయకుడి ని కోల్పోయాను. ఆయన మృతి వ్యవసాయ కార్మిక ఉద్యమానికి తీరని లోటు" అని పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో నరసయ్య చురుకైన పాత్ర పోషించారని బి.వెంకట్ తెలిపారు. ముఖ్యంగా సూర్యాపేట డివిజన్ పరిధిలోని అనేక గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు, నివాస గృహాలు, సాగుభూములు సాధించేం దుకు అనేక పోరాటాలు నిర్వహించారా ని గుర్తు చేశారు.వ్యవసాయ కార్మికుల కు ఉపాధి కల్పన, కనీస వేతనాలు, కూలి రేట్ల పెంపు, ఉపాధి



కూలీల హక్కుల పరిరక్షణ కోసం నరసయ్య నిరంతరం పనిచేశారని అన్నారు. గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్మించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.నరసయ్య కేవలం సంఘ నాయకుడిగానే కాకుండా పేదలు, కూలీలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందించే ప్రజా ఉద్యమ కార్యకర్తగా గుర్తింపు పొందారని బి.వెంకట్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అణగారిన వర్గాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, న్యాయమైన హక్కుల సాధన కోసం అనేక నిరస నలు, ధర్నాలు, ఆందోళనలు నిర్వహి ంచారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా, నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శిగా, సూర్యాపేట డివిజన్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా నరసయ్య సుదీర్ఘకాలం బాధ్యతలు నిర్వహించి సంఘాన్ని గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేశారని తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్తో పోరాడు తూ అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ ప్రజా ఉద్యమాల పట్ల ఆయన అంకితభావం ఏమాత్రం తగ్గలేదని బి.వెంకట్ అన్నారు. అనారోగ్య పరిస్థి తుల్లోనూ ప్రజాస్వామ్య, ప్రజా సమస్య లపై చర్చల్లో పాల్గొంటూ ఉద్యమ కార్యకర్తలకు అండగా నిలిచారని గుర్తు చేశారు.పేదల పక్షాన నిలబడి, వ్యవసా య కార్మికుల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నరసయ్య ఆశయాలను కొనసాగించడమే ఆయన కు నిజమైన నివాళి అని బి.వెంకట్ పేర్కొన్నారు. ఆయన చూపిన ఉద్యమ బాటలో వ్యవసాయ కార్మికులను మరింత సంఘటితం చేసి వారి హక్కుల సాధన కోసం పోరాటాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నపంగ నరసయ్య మృతితో కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం తరఫున సానుభూతిని తెలియజేస్తూ, నరసయ్య మృతికి సంతాపం ప్రకటించారు.

# మదర్ తెరిసా సేవలు ఆదర్శప్రాయం

- పేదలకు సేవ చేయడమే నిజమైన నివాళి
- సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు



**కోదాడ – సెప్టెంబర్ 5 (సత్యనిష్ఠ)** సమాజంలో అణగారిన వర్గాలు, నిరు పేదలకు మదర్ తెరిసా అందించిన సేవలు ఆదర్శ ప్రాయమని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. యునైటెడ్ పాస్టర్స్ అండ్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెయింట్ మదర్ తెరిసా 29వ వర్ధంతి వేడుక లను శనివారం కోదాడ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు రెవ. వి. ఏసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాని కి రామారావు ముఖ్య అతిథిగా హాజరై, మదర్ తెరిసా విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ, చిన్న వయస్సు లోనే జీవితాన్ని ప్రభువు కు అంకితం చేసిన తెరిసా, అనాథలు, కుష్టు బాధితులు, నిరా శ్రయులను అక్కున చేర్చుకుని మానవతా దృక్పథంతో సేవలు అందించారని కొనియాడారు. ఆమె చూపిన ప్రేమ, దయ, కరుణ వంటి విలువల ను ప్రతి ఒక్కరూ అలవర్చు కోవాలని అన్నారు. సమాజం లోని పేదలకు అందరూ తమ వంతు సాయం అందించడమే తెరిసాకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గుండెపంగు రమేష్, కంపాటి శీను, కుదుముల రాంబాబు, పంది తిరుపతయ్య, కంపాటి పుల్లయ్య, రాజువల్లు సాల్మన్, జగ్గు నాయక్, సీనియర్ పాస్టర్స్ సిహెచ్. లూకా కుమార్, సుందర్ రావు, అసోసియేషన్ నాయకులు ప్రభుదాస్, రాజేష్, డేవిడ్ రాజారావు, సామ్యూల్, కిరణ్, శాంత వర్ధన్, ఫెలోషిప్ నాయకులు కుర్చేలీ, ఏసుబాబు, హుజూర్నగర్ డేవిడ్, గుడిబండ ఐజయ్య, సుధాకర్, జకరయ్య, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**కోదాడ – సెప్టెంబర్ 5, (సత్యనిష్ఠ)** పట్టణంలోని ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో జోనల్ ఇన్చార్జ్ స్నేహలత ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినో త్సవ వేడుక లను ఘనంగా నిర్వహించారు. గురువు లేనిదే జ్ఞానం లేదు, జ్ఞానం లేనిదే అభివృద్ధి లేదని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ పటానికి పూలమాల వేసి, రాధాకృష్ణ గొప్పతనాన్ని తెలియ జేశారు. ప్రతి యొక్క ఉపాధ్యాయుడు నిబద్ధత తో పని చేయాలన్నారు. ఉపాధ్యాయులు దేశ నిర్మాత లని కొని యాడారు. దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల యొక్క చేతిలో ఉందని అన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడు తూ ఒక డాక్టరు ఒక టీచర్ ఒక పోలీస్ ఆఫీసర్ ఒక ఇంజనీరు ఇలా ఎవరినైనా తయారు చేయ గల శక్తి ఒక ఉపాధ్యా యుల కే ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తు ఉపాధ్యాయుల మీద ఆధార పడి ఉందని అన్నారు. జీవితంలో తల్లి దండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయుల దే అన్నారు. విద్యార్థుల్లోని ప్రతి భను గుర్తించి వారిని సరియైన మార్గంలో నడిపే వారే ఉపాధ్యా యులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయు లు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదకి చెందిన మృదులను వరించిన ఎంబిబిఎస్ సీట్



**కోదాడ - సెప్టెంబర్ 5 (సత్యనిష్ఠ)** మున్సిపల్ పరిధిలోని సాలార్జంగ్ పేటకు చెందిన సోమపంగు మృదులను వరించిన ఎంబీబీఎస్ సీటు వివరాల ప్రకారం, సాలార్జంగ్ పేట కు చెందిన సోమపంగు సాగర్, రేణుక దంపతుల పెద్ద కుమార్తె సోమపంగు మృదుల 2026 పరీక్షలలో నీట్ పరీక్షలలో కష్ట పడి చదివి తన తల్లిదండ్రులు కష్టాన్ని మర్చి పోయేలా నీట్ స్టేట్ లోని 3320 ర్యాంకు సాధించి ఎంబీబీఎస్ సీటు ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సాధించి మట్టిలో మాణిక్యంగా మెరసి అందరి మనల్ని పొందింది. తండ్రి సాగర్ ప్రైవేట్ కంపెనీలలో గుమస్తాగా పగలు రాత్రి అనకుండా కష్టించి తను సంపాదించిన ప్రతి రూపాయి బిడ్డ చదువు కు ఖర్చు పెట్టి ఎన్నో కష్టాలు పడ్డాడు, బిడ్డ ఎంబిబిఎస్ సీట్ సాధించటం తో ఇంతకాలం తాను పడ్డ శ్రమనంత, అన్నీ మరిచి పోయేలా మురిసి పోయాడు. తల్లి రేణుక గృహిణి గా ఉంటు కుటుంబాని కి తోడుగా ఉండి ఎలాంటి లోటు రాకుండా తన పాత్రను పోషించింది. మృదులకు ఎంబిబిఎస్ సీట్ రావడంతో తన కుటుంబ సభ్యులు, బంధువులు, సాలార్జంగ్ పేట గ్రామస్తులు అభినందనల కురిపించారు. మృదుల ఎంబిబిఎస్ సీట్ సాధించటం తమ కెంతో ఆనందంగా ఉందని మురిసిపోతున్నారు.

## న్యూ జనరేషన్ స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**సత్య నిష్ట ఆర్ సి గరిడేపల్లి హుజుర్నగర్:** మండల కేంద్రం లోని న్యూ జనరేషన్ స్కూల్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించు కుని స్వపరి పాలనా నిర్వహించారు ఈ సందర్భంగా పూర్వ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపల్ అవుల నరసింహ రావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తమ ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అవుల నరసింహ రావు మాట్లాడుతూ "సమాజ నిర్మాణంలో మరియు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనది. క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల ముఖ్య లక్ష్యం" అని పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శ్రీలత, సుధారాణి, లక్ష్మి, అనూష, స్వాతి ,స్వప్న, మనీషా ,ఉపేంద్ర, హలీమా, జాస్మిన్ ,దీప్తి ,విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది నరేందర్,అనిల్, రాణి, నవనీత పాల్గొన్నారు.

# అన్యాయాలపై సమగ్ర విచారణ జరిపించాలి

**బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**

**హైదరాబాద్-సెప్టెంబర్ 5 (సత్య నిష్ఠ)**

2026-27 విద్యా సంవత్సరానికి శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో బీ-కేటగిరీ మరియు ఎన్నారై కోటా ప్రవేశాల్లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి విచారణ పూర్తయ్యే వరకు ర్యాటిఫికేషన్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి. ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026-27విద్యా సంవత్సరానికి శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న బీ-కేటగిరీ మరియు ఎన్నారై కోటా ప్రవేశాల ప్రక్రియ మెరిట్ ఆధారంగా కాకుండా ఎవరైతే డబ్బులు ఎక్కువ ఇచ్చిన వారికే సీట్లు ఇచ్చారని వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఈరోజు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ముఖ్యంగా సిఎస్ఈ, సిఎస్ఎం,ఈసిఈ బ్రాంచీల సీట్ల కోసం ఉన్నత విద్యా మండలి నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎప్‌సెట్‌లో క్వాలిఫై కాకున్న, ఇంటర్మీడియట్లో మార్కుల శాతం తక్కువ ఉన్న వారికి అడ్మిషన్లు ఇచ్చారని



విద్యార్థుల నుంచి విరాళాలు/క్యాపిటేషన్ ఫీజుల రూపంలో అదనపు మొత్తాలు ఏమైనా వసూలు చేశారా అనే విషయాన్ని విచారించాలి.

బీ-కేటగిరీ మరియు ఎన్ఆర్ఐ కోటా సీట్ల కేటాయింపు మెరిట్ మరియు ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా కచ్చితంగా జరిగిందా అనే విషయాన్ని నిర్ధారించాలి.

కళాశాల వద్ద ఉన్న అన్ని ప్రవేశ రికార్డులు, ఫీజు వివరాలు, సీట్ల కేటాయింపు వివరాలను స్వాధీనం చేసుకుని సమగ్రంగా పరిశీలించాలి.

అదేవిధంగా,NRI స్పాన్సర్‌షిప్, అర్హత ప్రమాణాలు, ఫీజు నిర్మాణం, విద్యార్థుల ప్రవేశ రికార్డులు, NRI కోటా కింద మెరిట్ వివరాలు సంబంధిత నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశాలను పూర్తిగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**కోరుతున్న చర్యలు:**

2026-27 విద్యా సంవత్సరానికి వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాల, శంషాబాద్‌లో జరిగిన బీ-కేటగిరీ మరియు చీ=× కోటా ప్రవేశాలపై సమగ్ర విచారణ జరిపించాలి.

ప్రతి విద్యార్థి యొక్క అప్లికేషన్ ఫారం, మెరిట్/సెలక్షన్ జాబితా, ఇంటర్మీడియట్/EAPCET/JEE వివరాలు, ఫీజు రసీదులు, NRI స్పాన్సర్‌షిప్ పత్రాలు, ప్రవేశ రికార్డులను పరిశీలించాలి.

వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన బీ-కేటగిరీ ఎన్ ఆర్ ఐ ప్రవేశాల టి ఎస్ సి హెచ్ ఈ ర్యాటిఫికేషన్ ప్రక్రియను విచారణ పూర్తయ్యే వరకు తక్షణమే నిలిపివేయాలి.

విచారణలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు ఇచ్చినట్లు లేదా విరాళాలు/క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేసినట్లు నిర్ధారణ అయితే, కళాశాల యాజమాన్యంపై మరియు బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన మరియు శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.

## జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**నల్లగొండ --సెప్టెంబర్ 5( సత్య నిష్ఠ):** భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత తత్వవేత్త, విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ సమీపంలో ఉన్న జనయేత్రీ ఫౌండేషన్ ప్రధాన కార్యాలయంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు మరియు ఫౌండేషన్ వ్యవస్థాపకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులను సన్మానించి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మునిర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు కేవలం ఒక ఉపాధ్యాయుడు మాత్రమే కాకుండా గొప్ప తత్వవేత్త, విద్యావేత్త, రచయిత మరియు భారతదేశానికి విశిష్ట సేవలందించిన మహనీయుడని అన్నారు.



డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5న తమిళనాడులోని తిరుత్తణిలో జన్మించారు. విద్యారంగంలో విశిష్ట సేవలందించిన ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయం, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా, అనంతరం రెండవ రాష్ట్రపతిగా సేవలందించారు. విద్య, తత్వశాస్త్రం, మానవతా విలువల పట్ల ఆయన చూపిన నిబద్ధత దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. డా. రాధాకృష్ణన్ గారి జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ద్వారా సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకు మనం ఇస్తున్న గౌరవాన్ని చాటుతున్నామని డా. మునిర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. "ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి జీవితాన్నే కాదు... ఒక కుటుంబాన్ని, ఒక సమాజాన్ని, ఒక తరాన్ని మార్చగలడు" అని పేర్కొంటూ, విద్యార్థులకు విద్యతో పాటు మంచి విలువలు, మానవత్వం, క్రమశిక్షణను అందిస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.